**అడల్ట్స్ ఓన్లీ కథ**

# ఒక మనసుకు- ఒక మనసుతో..

ఒకటే వర్షం. ఎడతెగని వర్షం.

ఉన్నట్టుండి ఆకాశం ఫెళఫెళమని ఉరిమింది.

నడకలో వేగం పెంచింది యామిని. చేతిలోని పళ్ళసంచి, బరువుతోబాటు తడిసిపోయిన చీర, కాళ్ళకు అడ్డంపడుతూంటే నడక కష్టం కాసాగింది. ఎలాగో ఇల్లు చేరి, తలుపులు బాదింది.

తలుపు తెరిచిన రాకేష్‌ని చూసి మనసులో నిట్టూర్పును ఆపుకొంది.

అడ్డంగా నిలబడి, తన చూపులతో ఆమె అణువణువును నిలువెల్లా తడిమేయసాగాడు.

"పక్కకి జరుగు" అంది యామిని గట్టిగా విసుగుతో.

"ఈ తడిసిన చీరలో ఎంతందంగా ఉన్నావో! హంపీకన్య ఒంపులన్నీ నీ శరీరానికొచ్చేశాయేంటో" అన్నాడు.

అతని కళ్ళలో కదలాడే ఆకలిని చూస్తే యామినికి ఒళ్లంతా కారం రాసినట్లయింది. ఇంతలో పావని లేచి వచ్చింది.

"ఏంటక్కా ఇంత లేటయింది? అయ్యో బాగా తడిసిపోయావ్ - వెళ్ళి చీర మార్చుకో" అంటున్న పావనిని చూస్తూ కోపాన్ని దిగమింగి "ఒక్క ఆటో కూడా దొరకలేదే. అవునూ అన్నం తిన్నావా? రంగి కన్పించదేం? వెళ్ళిపోయిందా?" అంది యామిని తన గదిలోకి దారి తీస్తూ.

"నేనూ అమ్మా తినేశాం. నీతోబాటూ తింటానని బావ ఆగాడు. అక్కడికీ అమ్మ ఎన్నోసార్లడిగింది కూడా" అంది పావని మంచంమీద భారంగా వాలుతూ.

నిండు నెలల గర్భిణైన పావని మొహంలోకి చూస్తూ "ఏం ముఖం ఉబ్బినట్లు కనబడుతోంది. ఒంట్లో కులాసాగానే ఉంది కదా" ఆదుర్దాగా అడిగింది యామిని చీర మార్చుకొంటూనే.

"బాగానే ఉంది. కానీ ఇవాళేంటో బుజ్జిగాడు మరీ తంతున్నాడు" అంది ఉబ్బెత్తుగా ఉన్న తన పొట్టవంక అపురూపంగా చూసుకొంటూ. ఆమె కళ్ళలో అంతులేని ఆనందం, సంతృప్తి.

బాగా ఒళ్ళు చేసిందేమో మరింత రంగుదేలి, అదో వింతరకం అలసటతో కమనీయంగా కన్పిస్తున్న చెల్లి వంక చూస్తూ వుండిపోయింది. మళ్ళీ అంతలోనే దిష్టి తగులుతుందని చటుక్కున చూపు మరల్చుకొంది.

"వచ్చావామ్మా చాలా పొద్దుపోయింది. అన్నం పెట్టనా..?" అలికిడికి లేచిన కమలమ్మ అడిగింది.

"నేను పెట్టుకొని తింటాలేమ్మా- నువ్ పడుకో" అంది యామిని.

"అక్కా- ఆయనగ్గూడా వడ్డించెయ్ నేనెళ్ళి పడుకొంటా" అంటూ తమ రూంలోకి వెళ్ళిపోయింది పావని.

మనసులోని అయిష్టాన్ని బైటకు కన్పించనీయకుండా "రా బావా అన్నం వడ్డిస్తున్నాను" అంటూ పిలిచింది యామిని.

"ఏంటీ మళ్ళీ అన్నీ వేడి చేశావా? నీ ఓపికకు ముచ్చటేస్తుంది సుమా" అన్నాడు రాకేష్ యధాప్రకారం ఆమెను కళ్ళతోనే జుర్రేసుకుంటూ.

బదులేమీ చెప్పలేదు యామిని.

తింటూ "ఇంత రుచిగా చేయడం- మీ చెల్లికెందుకు నేర్పలేదు" అన్నాడు.


"అది నాకన్నా బాగా చేస్తుంది. పొరుగింటి పుల్లకూర రుచి- అంతే" అంది ఆ పొగడ్తకు పడనన్నట్లుగా.

"ఓహో- ఐతే వడ్డించిన ఈ సుకుమార హస్తాలవల్ల మరింత రుచి పెరిగినట్లుంది" అన్నాడు, అరిటాకులా పలచగా మెరుస్తున్న ఆమె పొట్టవంక చూస్తూ.

యామినికి ఒళ్ళు మండింది. గభుక్కున లేచి చేయి కడిగేసుకుంది. "ఏంటలా లేచిపోయావ్ టేబుల్ మానర్స్ లేకుండా. నేనేం తిండికి గతిలేక రాలేదు మీ ఇంటికి. నా పెళ్ళాంని చూసుకోవడానికి తప్పిస్తే ఇక్కడికొచ్చే పనేం ఉంది" అన్నాడు విసురుగా రాకేష్.

"వచ్చి నీ హద్దుల్లో నువ్వుంటే బావుంటుంది" అంది యామిని తగ్గుస్వరంతో, కోపాన్ని కంట్రోల్ చేసుకొంటూ.

"కోపంలో భలే ఉంటావ్. నా కళ్ళకప్పుడేదో మైకం కమ్మి నిన్ను కాదన్నాను గానీ, ఇప్పుడు ఏసీరూముల్లో పనిచేయడంవల్ల కాబోలు రంగుదేలి, హుందాతనంలో మిసమిసలాడుతున్నావ్. కానీ అడవికాచిన వెన్నెలవుతోంది నీ



**వాలి హిరణ్మయీదేవి**

అందం. ఎటూ వయసు మీరిపోతోంది. నన్నే కట్టేసుకుంటే మీ ఇద్దరు అక్కాచెల్లెళ్ళు ఒకే దగ్గర పడి ఉండొచ్చుగా" అన్నాడతను చేతులు కడుక్కొంటూ.

"వంకర మాటలు కట్టిపెట్టు" కోపంగా అంది యామిని. గట్టిగా తిట్టాలని వున్నా, చెల్లెలెక్కడ లేచి వింటుందోనన్న భయంతో.

ఆమె కోపాన్ని లెక్కచేయకుండా "సరేలే కాసిన్ని పాలు తీసుకొనిరా" అన్నాడామె కొంగుతో చేతులు తుడుచుకునే ప్రయత్నం చేస్తూ.

విసురుగా తన కొంగును లాక్కొంది యామిని.

"పూర్ణకుంభాలంటే ఇన్నాళ్ళూ అర్థం తెలిసేది కాదుగానీ ఇప్పుడు తెలుస్తోంది" అన్నాడామె వక్షస్థలం వంక కన్నార్పకుండా చూస్తూ.

"ఛీ" అంది యామిని జుగుప్సతో చూస్తూ.

"నా చేయి పడిందనుకో ఓసారి - అప్పుడిక ఈ ఛీ - ఛాలు ఉండవు" అన్నాడు పొగరుగా, తమ గదిలోకి వెడుతూ.

'పావని డెలివరీ తొందరగా జరిగి - ఆ మూడ్నెలలూ మూణ్ణీముషాల్లా గిర్రున తిరిగిపోతే - ఈ పీడ వదుల్తుంది' అని మనసులో తనకి తనే ధైర్యం చెప్పుకుంది యామిని.

పాలు కలిపి పావనికీ, రాకేష్‌కీ రెండు గ్లాసుల్లో తీసుకువెళ్లి చెల్లెలి చేతికి గ్లాసందించి, రాకేష్ గ్లాస్ టేబుల్ మీద పెట్టింది.

"ఏంటి చేతికిస్తే అరిగిపోతావా?" అన్నాడదోలా.

చురచురా చూస్తూ గ్లాసందించింది యామిని. ఆమె చేతివేళ్ళను తాకుతూ గ్లాసందుకొన్నాడు. విసురుగా ఆ గదిలోంచి తమ గదిలోకి వెళ్ళిపోయింది యామిని.

పడుకుందేగానీ గతం కళ్ళ ముందు కదలాడుతూంటే నిద్రకు దూరమయింది.

☆☆☆

"బావొచ్చాడే..కాళ్ళు కడుక్కుంటాడు నీళ్ళందించు" అని కమలమ్మ చెబితే సిగ్గుపడుతూ ఆ పని చేసింది యామిని.

చిన్నప్పటినుండీ 'బావే నీ మొగుడని' పెద్దలనడం వల్ల మనసులో అదే భావంతో ఉండేది యామిని. ఆమె తండ్రే బతికుంటే అప్పుడే పెళ్ళి కూడా జరిగివుండేది. కానీ గుండెనొప్పితో అతడు హఠాత్తుగా పోవడంతో, యామిని కుటుంబ భారం తనపైన వేసుకొని 'ఓ సేల్స్ గర్ల్'గా పనికి కుదిరింది. తండ్రి పోయిన రెండేళ్ళకు రాకేష్ రావడం అప్పుడే. యామినిని పలకరించకుండానే లోపలికి వచ్చేసాడు రాకేష్. యామిని ముఖం చిన్నబోయింది.

ఆ సాయంత్రం తిరిగి వెడుతూ "అత్తా- ఈ సంవత్సరం తప్పక పెళ్ళి జరిపించమంది అమ్మ. ఒకవేళ యామినితోగాకున్నా పావనితోనయినా జరిపించమంది" అని రాకేష్ అనేసరికి శిలలా నిలబడిపోయింది యామిని. ఆ తర్వాత ఒకట్రెండుసార్లు వచ్చినా అతడికి లేలేత అందాలతో బంగినపల్లి మామిడిపండు రంగులో మిసమిసలాడే పావని అమితంగా నచ్చింది. కారణం ఎండల్లో తిరగటం వల్ల, ఛామన ఛాయ రంగు గల యామిని మరింత నల్లగా మారటం, తిరుగుడుతో శుష్కించి వంటి మీద ఏమాత్రం కండ లేకుండా మారేసరికి 'జెండా కర్రలా వుంది. నా పక్కన తగదు' అని నిర్మొహమాటంగా చెప్పేశాడు. ఒక్క కూతురి పెళ్ళయినా భారం తగ్గినట్లేనని భావించిన కమలమ్మ, ఆ సంవత్సరం పావనితో రాకేష్ పెళ్ళి జరిపించేసింది. అతని తిరస్కారం యామినిలో పట్టుదలని రేపింది. కసిగా చదువుమీద దృష్టిని కేంద్రీకరించింది. చదువుతోబాటూ కంప్యూటర్ క్లాస్‌లు అటెండ్ చేసి, ఓ లిమిటెడ్ కంపెనీలో జాబ్ సంపాదించింది. వారిచ్చిన ట్రైనింగ్ వల్ల, మరింత నైపుణ్యం సంపాదించి 'ఎమ్‌ఎన్‌సీ'లో చేరింది నెలకిరవై వేల జీతంతో. ఎప్పుడూ ఏ.సీ.రూమ్‌లో ఉండటం వల్లనో, ఆర్థిక ఇబ్బందులు తీరి ప్రశాంతత చేకూరడం వల్లనో బాగా రంగుదేలింది. శరీరం నిండుదనం సంతరించుకొంది. ఆత్మవిశ్వాసమిచ్చిన హుందాతనం, మరింత శోభను ప్రసాదించింది. ఒక్కసారి చూసినవాళ్ళు మళ్ళీ తిరిగి చూసేలా మారిందామె. ఆరేళ్ళుగా పెళ్ళి మాటే ఎత్తకుండా ఆమె వుంటే మొదట్లో ఏ సంబంధం రాకపోవడంగా రాకేష్ భావించాడు. కానీ ఆమె ఒక్కోమెట్టూ ఎక్కి, తనకిక దక్కదేమోనన్న అనుమానం మొదలైంది రాకేష్‌లో. పొట్టిగా బొద్దుగా ఉన్న పావని ఇప్పుడతనికి 'బోండాంలా' కన్పిస్తోంది. యామిని తనకి మరదలేనన్నది గుర్తొచ్చి ఆమెమీద తనకెంతో హక్కున్నట్లే భావించసాగాడు.

ఈ ఆరేళ్ళలో పావని కడుపుపండకపోయేసరికి "మా వంశం నిర్వంశం అవకుండా, యామినితో మా అబ్బాయి పెళ్ళి జరిపించండి" అంటూ తల్లితో అడిగించాడు.

కమలమ్మకేం చేయాలో పాలుపోలేదు. యామినికి రాకేష్‌పట్ల అసహ్యం పెరిగింది. ఈలోగా దేవుడు కరుణించి పావని గర్భవతయ్యేసరికి రాకేష్ నోటికి తాళం పడింది. ఏడో నెల్లో శ్రీమంతం జరిపించి, పురుటికి ఇంటికి తీసుకొచ్చింది పావనిని కమలమ్మ. నెల తర్వాత భార్యని చూడ్డానికి వచ్చిన రాకేష్‌కి, మరింత చేరువగా యామిని అందాలు కళ్ళబడేసరికి, ఆ అవకాశంకోసం, పదిహేనురోజులకోసారి రావడం మొదలెట్టాడు. తల్లికి, చెల్లికి అతడు వేసే వెకిలివేషాల గురించి చెప్పకుండా భరించడం యామినికి కత్తిమీద సామే అయింది. అతడు అడిగినవన్నీ చేసిపెట్టలేక కమలమ్మకీ విసుగ్గా వుంటోంది. పావని డెలివరీ ఎప్పుడెప్పుడవుతూందాని ఆత్రంగా ఎదురు చూస్తున్నారిద్దరూ.

"ఏంటి తల్లీ అలా మెదులుతున్నావ్ ఇంకా నిద్రపట్టలేదా?" మంచినీళ్ళకని లేచిన కమలమ్మ, ప్రశ్నించేసరికి ఆలోచనల్లోంచి

## లక్కీ పూనమ్

దేనికైనా కాలం కలిసిరాకపోతే ఎంత కష్టపడినా ఫలితం వుండదు. సినిమా తారలకీ అంతే మరి! తెలుగులో ఫ్లాపయిన హీరోయిన్లు తమిళంలో హిట్లు కొడతారు. అలాగే తమిళంలో పరాజయాలతో మునిగి తెలుగులో విజయపతాకాన్ని ఎగరేస్తాను. అలాంటి తారల జాబితాలోకి తాజాగా పూనమ్ బజ్వా కూడా చేరింది. ఇప్పుడామెకి తమిళనాట క్రేజ్ ఏర్పడుతోందిట. తెలుగులో ఐదారు సినిమాలు చేసినా రాని గుర్తింపు కోలీవుడ్‌లో సంపాదించుకుందిట పూనమ్. ప్రస్తుతం ఆమె అక్కడ బిజీ అవుతోంది.



తేరుకొంది యామిని.

'ఎప్పుడు ఏది ఎలా జరగాలో ఆ భగవంతుడు నిర్ణయించే ఉంటాడు. ఆ భగవంతుడు నాకు ఎలాంటి అన్యాయం చేయడు' అనుకొంది యామిని స్థిరంగా. అంతే - ఆ వెంటనే కమ్మటి నిద్రపట్టిందామెకి.

☆ ☆ ☆

"హలో యామినిగారు బాగున్నారా? నాకిక్కడికి ట్రాన్స్‌ఫరయింది. మీ స్ట్రీట్‌లో ఉన్న చివరి బిల్డింగ్‌లో ఉన్న ఓ ఫ్లాట్‌లో ఉంటున్నాం. మొన్న మీ అమ్మగారు కలిసి మీ ఇల్లు చూపించారు" అన్నాడు భరణి- యామినిని ఆఫీసులో కలిసి.

"చాలాకాలం తర్వాత కన్పించారు. అంతా బావున్నారా?" అంది యామిని.

"అరగంటాగితే నేను బైటకొస్తాను కలిసి ఇంటికెడితే బోలెడు మాట్లాడుకోవచ్చు" అంది తనే మళ్ళీ.

"సరే బైట వెయిట్ చేస్తుంటాను" అని వెళ్ళాడు భరణి. పొడుగ్గా హీమేన్‌లా ఉన్న అతడిని చూస్తూ నిలబడిపోయింది యామిని.

విజయవాడలో తావున్నప్పుడు పరిచయం ఏర్పడింది భరణి దంపతులతో. భరణి భార్య రంజిత పల్లెటూరి పిల్ల కావడంతో వారిద్దరి భావాల్లో ఏనాడూ ఏకాభిప్రాయం ఉండేది కాదు. తల్లి మాటలకు కట్టుబడి ఆమెని పెళ్ళాడిన భరణి, రంజితను తనకనుకూలంగా మార్చుకోవడానికి చేయని ప్రయత్నం లేదు. ఎదురిల్లేకావడంతో రాకపోకలు ఎక్కువగా వుండేవి. 'మా రంజితను మీలా తయారుచేయండి చాలు మీ ఋణం వుంచుకోన్లెండి మాంచి మొగుడ్ని తీసుకొస్తాను మీకు' అనేవాడు సరదాగా భరణి. అదేం చిత్రమోగానీ యామినీ భరణిల భావాలన్నీ కలిసేవి. అభిరుచులూ అలవాట్లు కూడా.

రంజితకు డెలివరీ కష్టమై కన్నుమూసేసరికి, మిన్ను విరిగి మీద పడ్డట్టయింది భరణికి. భరణి తల్లి వచ్చింది, కొడుకుని కనిపెట్టుకుని ఉంటడానికి. ఆమె భరణిని మరో పెళ్ళి చేసుకోమని ఎంత పోరినా ఫలితం లేకుండా అయింది. మంచి భర్తకు నిర్వచనంలా ఉండే అతడిని చూసినప్పుడల్లా యామినికి గౌరవం కలిగేది. తన కాబోయే భర్త అతనిలా వుంటే బాగుండునన్న కోరిక చిరుచేపలా కదిలేది.

"నిన్నెప్పుడూ ఇంత పరధ్యానంగా వుండటం చూడలేదింతవరకూ.. వెళ్ళిన ఆ పురుషోత్తముడెవరో తెలుసుకోవచ్చా" అని కొలీగ్ రమణి అడిగేసరికి, ఈ లోకంలోకి వచ్చింది యామిని. గబగబా పని ముగించుకొని వచ్చింది. భరణి వెనుక బైక్‌మీద కూర్చోవడం గమ్మత్తుగా అన్పించింది. "ఈ కాంక్రీట్ జంగిల్‌లో ఎవరిదబ్బా ఈ హరితవనం- ఎవరిదో మంచి టేస్ట్ ఉన్నవారి ఇల్లు అనుకొన్నాను ఈ దారినవెడుతూ. తీరా చూస్తే మీ ఇల్లని తెలిసింది. ఈ ఛమేలి పూల వాసన మనసునెక్కడికో పరుగులు తీయిస్తుంది సుమా" అన్నాడు లోపలికి నడుస్తూ భరణి, ఆ సువాసనని గుండెల నిండా ఆఘ్రాణిస్తూ.

కమలమ్మ-పావనిలు అతని రాకకు ఆనందిస్తే- రాకేష్ మాత్రం ముడుచుకుపోయాడు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో.

ఆ తర్వాత పావని డెలీవరీ కావడం- బాబు పుట్టడంతో రాకేష్‌లో కొంచెం మార్పు వచ్చింది. కొడుకునందించిన భార్యమీద ప్రేమ పెల్లుబికి వచ్చింది. నార్మల్ డెలీవరీ కావడంతో ఇరవై ఒకటో రోజే బారసాల జరిపించి కోడల్ని మనవడిని కొడుకునీ తమ ఊరికి తీసుకెళ్ళిపోయింది రాకేష్ తల్లి. రాకేష్ వెళ్ళిపోవడంతో హాయిగా ఫీలైంది యామిని.

రోజులు చకచకా గడుస్తున్నాయి. భరణీ యామినులు తరచుగా కలుసుకోవడం మామూలైంది. ఇద్దరి అభిరుచులూ ఒకటే కావడంవల్ల సాంస్కృతిక, సంగీత సభలకు కలిసి వెళ్ళడం, రావడంతో ఇద్దరి మధ్యా సాన్నిహిత్యం దినదినాభివృద్ధి కాసాగింది.

ఒకరోజు అలాగే ఓ కల్చరల్ ప్రోగ్రామ్‌కి వెళ్ళి వచ్చారు. 'అరె చాలా రాత్రయింది. మీ ఇంట్లో డ్రాప్ చేసి వెడతా'నంటూ, భరణి వాళ్ళింటివరకూ వచ్చాడు. "ఆంటీ! మీ మమ్మీని అర్జెంట్‌గా రమ్మన్నారట. మీ చెల్లెలివాళ్ళ ఊరికి వెళ్ళింది. ఇదుగో కీ " అంటూ ఇచ్చింది ఎదురింటమ్మాయి.

"అరె ఒక్కరూ ఉండగలరా? లేకుంటే మా ఇంటికి రండి అమ్మ ఉంది కదా- మీకు తోడుగా ఉంటుంది" అన్నాడు భరణి.

"ఆ మరేం ఫర్వాలేదు. అమ్మ ఊరెళ్ళినప్పుడల్లా ఒంటరిగా ఉండటం నాకలవాటే లెండి" అంది యామిని తాళం తెరిచి, ఇంట్లోకి అడుగుబెడుతూ.

ఆమెని అనుసరించాడు భరణి. ఐదు నిముషాలు కూర్చొని "ఇక వెడతాను మరి" అన్నాడు, ఎందుకో ఆమెనలా వదిలి వెళ్ళలేక.

"సరే" అంది యామిని. కానీ అతడుంటే బాగుణ్ణు అని మనసులో కోరిక. ఇంతలో కరెంట్ పోయింది. ఆ వెన్వెంటనే 'అమ్మో' అంటూ కెవ్వున అరిచింది యామిని.

"ఏమైంది" అంటూ వెనుదిరిగిన భరణిని వణికిపోతూ హత్తుకుపోయింది యామిని ఏదో మీద పడటంతో. అసలే ఆమెకి బల్లులన్నా బొద్దింకలన్నా తెగని భయం. ఆ సంగతి తెలిసిన అతను "భయపడకు అగ్గిపెట్టెగానీ, టార్చ్‌గానీ ఉందా" అంటూ ఆమెని పొదవిపట్టుకుంటూనే అడిగాడు. "కిచెన్‌లో ఉండాలి" అంది యామిని. అతడి కౌగిలిలోనుండి దూరంగా జరగకుండానే. ఆమె అంత ఇదిగా వాటేసుకోవడం ఒకింత ఇబ్బందిగా తోచిందతనికి. కానీ యామినికా స్పర్శ కవచంలా తోచింది.



## హాట్ హాట్ రీమా!

ఇటు దక్షిణాది సినిమాల్లోనూ అటు హిందీలోనూ ఈమధ్య బాగా వెనకబడింది బెంగాలీ భామ రీమాసేన్. దీంతో ఖాళీగా గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవడం ఎందుకు ఏదైనా వీడియో ఆల్బమ్ చేసి వార్తల్లోకి రావాలని తెగ ఉబలాటపడుతోందిట. ప్రస్తుతం ఇదే ప్రయత్నంలో వుందిట రీమా. సినిమాల్లోనే హాట్ హాట్‌గా కనిపించే రీమా ఇక వీడియో ఆల్బమ్‌లో అంటే చెప్పేదేముంది? కుర్రకారుకి హుషారే!

ఇంతలో కరెంట్ రావడంతో, అతనికి దూరంగా జరిగింది. సిగ్గుతో బరువెక్కిన కనురెప్పలతో తలొంచుకొన్న యామిని, భరణి కళ్ళకు కొత్తపెళ్ళికూతుర్లా తోచింది. ఆమె నుండి తన చూపుల్ని బలవంతంగా లాక్కొని "వెళ్ళనా మరి" అన్నాడు.

"ఊ..ఇదుగో ఈ పువ్వు జడనుండి రాలిపడితే ఏదో అనుకొని భ్రమపడ్డానంతే" అంది కిందపడిన గులాబీని చూసి నవ్వుతూ. 'నవ్వితే మరింత అందంగా వుంటుంది యామిని' అనుకొన్నాడు భరణి.

"సరే గుడ్ నైట్" అంటూ వెళ్ళాడు భరణి వెనుకకి తిరిగి తిరిగి చూస్తూ. అతను తిరిగి వస్తే బావుండనన్పించింది యామినికి. వెళ్ళి మంచం మీద వాలిందే గానీ తలపుల నిండా భరణే.

మాగన్నుగా నిద్రపట్టింది ఎట్టకేలకు.

"యామినీ... నిన్నొదిలి వెళ్ళబుద్ధిగాక తిరిగొచ్చేశాను. నీకూ నా సమక్షం కావాలన్పించడం లేదూ" అడిగాడామెని దగ్గరికి తీసుకుంటూ భరణి.

"అవును. మీ కౌగిలిలో నేనెంతో సెక్యూర్డ్‌గా ఫీలయ్యాను" బుద్ధిగా నిజాన్ని ఒప్పుకొంటూ అంది యామిని సంతోషంగా అతన్ని పెనవేసుకుపోతూ. "పూలచెండులాంటి స్పర్శ నన్ను చెలరేగిపొమ్మంటోంది" అన్నాడామె చెవిలో గుసగుసగా. ఒళ్ళంతా ఝల్లుమంటూంటే వివశత్వంతో అతడి చేతుల్లో మైనపు బొమ్మే అయిందామె.

ఇంతలో పిల్లి ఏదో తోసేసిన చప్పుడుకు చప్పున మెలకువ వచ్చింది యామినికి. 'అబ్బ ఇదంతా కలా?' అనుకొంది చెమటలతో నిండిన శరీరాన్ని చూసుకొంటూ. లేచి ఫాన్ ఫుల్ స్పీడ్‌లో పెట్టుకొని నిద్ర కుపక్రమించింది.

'ఎప్పుడూ లేనిదివాళ ఏంటిది? తన మనసెందుకిలా అదుపు తప్పుతోంది? ఈ పరిచయం ఎటు ఏ మలుపు తిరగబోతుంది?' అన్న ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరయింది.

చూస్తుండగా మరో మూడ్నెలలు గడిచిపోయాయ్.

రాకేష్ పావనిలకిప్పుడు కొడుకుతోటిదే లోకం కావడంతో యామిని దగ్గరకు రావడమే మానుకొన్నారు. దాంతో మానసిక ప్రశాంతత చేకూరింది యామినికి.

☆ ☆ ☆

తలుపుచప్పుడయితే, 'అబ్బ ఆదివారం ప్రశాంతంగా పడుకొందామంటే ఎవరో' అనుకుంటూ తలుపు తీసింది యామిని. ఎదురుగా పార్వతమ్మ కన్పించింది.

"ఓ..మీరా..రండి ఆంటీ, ఏంటిలా వచ్చారు. భరణి గారింట్లో లేరా?" అడిగిందామెని సాదరంగా ఆహ్వానిస్తూ. ఆమె కూర్చున్నాక "ఉండండి ఆంటీ కాఫీ తెస్తాను" అంటూ లేవబోయింది.

"నాకిప్పుడు కాఫీ అదీ ఏమీ వద్దుగానీ, నా కోరిక తీర్చాలమ్మా" అడిగింది పార్వతమ్మ.

భరణిని రెండో పెళ్ళికి ఒప్పించమని ఆమె అడగడం పరిపాటే. అందుకే "మీ అబ్బాయిని పెళ్ళికి ఒప్పించడం తప్ప మరేదైనా ఓకేనే.." అంది యామిని నవ్వుతూ.

"నువ్వడిగితే తప్పకుండా ఒప్పుకుంటాడమ్మా. ఐతే వాడ్ని చేసుకోబోయేదీ నువ్వేనని చెబితే, టక్కున ఒప్పుకుంటాడు" అందామె చిన్నగా నవ్వుతూ. యామిని నిర్ఘాంతపోతూ చూసింది, అపనమ్మకంగా.

"రంజని పోయాక ఈ ఐదేళ్ళలో వాడ్ని నవ్వుతూ చూసింది ఇక్కడికి వచ్చాకే. వాడి మనసులో ఏముందో ఇదుగో ఈ నలిపేసిన కాగితపు ఉండలు విప్పి చదివాకే అర్థమయింది. ఇదుగో వీటిని చదువు" అంటూ ఓ కాగితాల బొత్తి అందించింది. ఒక్కో లెటర్ వంక యామిని చూపులు పరుగెత్తాయి.

"యామిని సమక్షంలో రోజులు క్షణాల్లా దొర్లుతున్నాయి. ఇంతకాలం మన్నుతిన్న పాములా కదిలిన రోజులు, తప్పుకొంటున్నాయి"

"ప్రతీక్షణం యామిని సమక్షం కావాలని వుంది. కానీ ఎలా? ఆ అమ్మాయికేం తక్కువని ఈ రెండోపెళ్ళివాడిని కట్టుకోవాలి?"

"ఈమధ్య నిద్రపట్టని రోజులధికమయ్యాయి. యామినికి నా మనసులో ఏముందో చెబుదామంటే, ఈ అపురూపమైన స్నేహం కాస్తా చెడిపోతుందేమోనన్న భయం. ఆమె కొంగు తగిలినా అదో వివశత్వం. రంజనితో చేసిన కాపురంలో అలాంటి పరవశాన్ని పొందలేదెందుకో. అలాగని ఆమెని ప్రేమించలేదని కాదు. ఏదో యాంత్రికత - మొక్కుబడి కలయికలా ఉండేది. అలాంటిదిప్పుడు యామిని తలపులే చాలు. ఆమెను తలుచుకుంటే, శరీరంలో కలిగే స్పందనలు, పులకరింతల గురించి ఎవరితో చెప్పుకోను? మానసికంగా దగ్గరయిన వారితో పొందు మరింత అద్భుతంగా ఉంటుంది కదా- నా మనసునిండా ఉన్నది తనేనని యామినికి చెప్పేరోజు వస్తుందా అసలు?" తన మానసికస్థితికద్దం పట్టినట్లున్న అతని అవస్థ సంపూర్ణంగా అర్థమై, ఆమె పెదవుల మీదకు చిరునవ్వు దూసుకువచ్చింది. వచ్చిన అవకాశం చేజార్చుకోవద్దని వివేకం హెచ్చరించగా, "అత్తయ్యా, నాకిష్టమేనని చెప్పండి - కానీ అమ్మని వదిలి ఎలా?" అంది యామిని.

"ఒంటరివారమైన మేము ఒకరికొకరు తోడుగా మా ఊళ్ళో ఉంటాం. మీరిద్దరూ ఇక్కడ అలా ఉండండి" అందామె నవ్వుతూ.

☆



## అనుష్క టాలెంట్

అనుష్క అనగానే గ్లామరస్ స్టార్‌గానే తెలుగు ప్రేక్షకుల్లో ఓ ఇమేజ్ వుంది. ఐతే ఫస్ట్‌టైం ఓ లేడీ ఓరియంటెడ్ మూవీ చేస్తోంది అనుష్క. 'అరుంధతి' అనే ఈ సినిమాలో ఆమె పాత్రే ప్రధానం. 'సంపంగి' సినిమా ఫేమ్ దీపక్ (అంటే చిన్నపాటి హీరో) హీరోగా నటిస్తున్నాడు. అందచందాలు ఆరేయడం ద్వారా ఇప్పటి వరకూ క్రేజ్‌ని పెంచుకుంటూ వచ్చిన అనుష్కకి 'అరుంధతి' సినిమా పరీక్ష లాంటిదే. రాబోయే సంక్రాంతి కానుకగా ఈ సినిమా రిలీజవుతున్నట్టు సమాచారం. కానీ గతంలో కూడా సౌందర్య హీరోయిన్‌గా 'అరుంధతి' అనే సినిమా వచ్చింది. ఇది పరాజయాన్ని చవిచూసింది. మరో సంగతేంటంటే- గతంలో వచ్చిన 'చంద్రముఖి' సినిమా పోలికలు కూడా ఈ సినిమాకున్నాయనేది కూడా ఓ టాక్.